WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నవత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 57 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 4 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో వ్యవసాయం ఒక పండుగలా మారింది
- రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి నమోదైంది
- భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశాం
- ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం తగ్గింది
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్

ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో వ్యవసాయం ఒక పండుగలా మారిందన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి నమోదైందని, భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఏడు రకాల సన్న వరిధాన్యాలకు బోనస్ కూడా కొనసాగుతోందని, ఈ చర్యల వల్ల రైతులకు మరింత మేలు - మిగతా3లో



## మోదీ 3 దేశాల టూర్ ఖరారు

- 40ఏళ్లలో తొలిసారి న్యూజిలాండ్‌లో పర్యటన
- జూలై 6 నుంచి 11 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన
- ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించనున్న పీఎం
- దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాన మంత్రి న్యూజిలాండ్‌లలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం

## బుకాయింపులు, అసత్యాలతో మోసం ఎన్నాళ్లు?



### బీఆర్ఎస్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు

- రూ.8.21 లక్షల కోట్లు అప్పులు చేసింది మీరు కాదా?
- కేసీఆర్, హరీశ్‌రావులకు భట్టి కౌంటర్ ఎటాక్
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్న భట్టి విక్రమార్క
- చేసిన అప్పులను తక్కువ చేసి చూపించేందుకు కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు

హైదరాబాద్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ మంత్రి హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము చేసిన అప్పులను, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ ప్రజా ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు సంక్షోభంలోకి నెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు సింగరేణి ప్రాంతాల్లో తిరుగుతూ మళ్లీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లే అవకాశం లేదని చెప్తూనే గతంలో - మిగతా3లో



## వారసత్వ సంపద మీ సొత్తు కాదు

- పాకిస్థాన్‌పై భారత్ ఘాటు వ్యాఖ్యలు
- తక్షశిలలో పాకిస్థాన్ చేపట్టిన పునర్నిర్మాణ పనులపై తీవ్ర వివాదం
- నిబంధనలకు విరుద్ధంగా పనులు ఆపకపోతే ప్రమాద జాబితాలో చేర్చుతామని యునెస్కో హెచ్చరిక
- వారసత్వ సంపద ప్రపంచానిదని, ఏ ఒక్క దేశానిది కాదని స్పష్టం చేసిన భారత్
- తక్షశిలను ప్రపంచ వారసత్వ జాబితా నుంచి తొలగిస్తామని కూడా హెచ్చరించిన యునెస్కో



## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

- పాకిస్థాన్‌లో లోయలో పడిపోయిన ప్రయాణికుల బస్సు
- ప్రమాదంలో కనీసం 40 మంది మృతి, 8 మందికి గాయాలు
- బ్రేకులు ఫెయిల్ కావడం, అధిక ప్రయాణికులే కారణం!



## ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు సహకరించాలి

- ఉగ్రవాదానికి మద్దతు ఆపితేనే సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ: భారత్
- సింధు జలాల ఒప్పందంపై భారత్ కీలక వ్యాఖ్యలు
- ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు పూర్తిగా, శాశ్వతంగా వీడే వరకు ఒప్పందం ఉండదని స్పష్టం
- అఫ్గానిస్థాన్‌పై పాక్ వైమానిక దాడుల్ని కూడా ఖండించిన ప్రభుత్వం

## సందిగ్ధంలో అన్నదాతలు

### రెగ్యులర్ పంటలా - ఆరుతడి పంటలా?

- ఎటూ తేల్చుకోలేని స్థితిలో అన్నదాత
- ఖరీఫ్ సీజన్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్న ఎల్‌నినో
- వర్షాలు కురవకపోవడంతో వరి సాగుకు ఇబ్బందులు
- జిల్లాల్లో తగ్గిన వరి సాగు - వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతన్నలు



హైదరాబాద్

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జలాశయాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటు న్నాయి. ఏ పంటలు సాగుచేయాలో తెలియక రైతులు సతమతం అవుతున్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ప్రభుత్వం సూచిస్తున్నా అన్నదాతలు మొగ్గు చూపడంలేదు. వరి పండే నేలల్లో ఇతర పంటలు సాగయ్యే అవకాశం లేదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు కోరుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో జిల్లాల్లో - మిగతా3లో



## తీరందాటిన నైరుతి రుతుపవనాలు

- దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా వర్షాలు, వరదలు
- మత్స్యకారులకు ఐఎండీ హైఅలర్ట్?!
- నైరుతి రుతుపవనాలతో దేశవ్యాప్తంగా వర్షాలు
- పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు రావచ్చని ఐఎండీ హెచ్చరిక

## రైతు భరోసా నిధుల విడుదలలో మరోసారి రేవంత్ ప్రభుత్వం రికార్డు

- కేవలం 4 రోజులలోనే రైతుభరోసా పథకం కింద 6590.37 కోట్లు రైతు ఖాతాలలో జమ
- ఈ రోజు 4 నుండి 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు రైతుభరోసా నిధుల విడుదల
- నాలుగో విడతలో 4.41 లక్షల మంది రైతుల ఖాతాలలో 1188 కోట్లు జమ
- ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతులకు రూ.6590.37 కోట్ల రైతుభరోసా సాయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్

రైతుభరోసా నిధులను రైతు ఖాతాలలో వేయడంలో రేవంత్ సర్కార్ మరోసారి రికార్డు సృష్టించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూన్ 30 న రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమం మొదలుపెట్టిన కేవలం 4 రోజులలోనే రైతు భరోసా పథకం కింద 6590.37 కోట్లను రైతుల ఖాతాలలో జమ చేసినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకం కింద ఈ రోజు నాలుగో విడతలో 4 నుండి 5 ఎకరాలకు వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లో నేడు రూ. 1188 కోట్లను నేరుగా జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. - మిగతా3లో

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


## గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డి ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు.

**బి నగేష్ గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు. బాలా గౌడ్ గొల్లపల్లి మాజీ సర్పంచ్.**

**సదాశివపేట పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న.**

తెలుగు జ్యోతి న్యూస్, 3 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బి నగేష్ వారితోపాటు , చీల మల్లన్న సదాశివపేట పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, బాలా గౌడ్ గొల్లపల్లి మాజీ సర్పంచ్ వారి స్నేహితులు, సంగారెడ్డిలో డాక్టర్ డీ ప్రేమానందం కు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఇటీవల కాలంలో డి ప్రేమానందం కు ( ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కౌన్సిలర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ) లయన్స్ క్లబ్ ఫౌండేషన్ ప్రతినిధి బృందం వారు, ప్రేమానందం చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు ఇచ్చిన సందర్భంలో ఈరోజు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, బి నగేష్ గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, చీల మల్లన్న సదాశివపేట వి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు, బాలా గౌడ్ గొల్లపల్లి మాజీ సర్పంచ్,ఎస్ డి,నజీరుద్దీన్, బి ఆర్ ఎస్ మైనార్టీ సెల్ నాయకులు, జి నవీన్ బి ఆర్ ఎస్ నాయకులు, పి ప్రభాకర్ రెడ్డి,కె రామకృష్ణారెడ్డి, ఎన్ కుమార్, జి ప్రశాంత్ రెడ్డి,+ లవన్ కుమార్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. డి ప్రేమానందం మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నాకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

## పెద్ద చెలమెడ విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్, క్లాసులు పంపిణీ .

**సర్పంచి శ్రీమతి రాధా బాయి బాలకృష్ణ జోషి.**

తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం జిల్లా పరిషత్ పెద్ద చల్మెడ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శ్రీమతి రాధాబాయి బాలకృష్ణ జోషి 40, స్టీల్ ప్లేట్స్ మరియు 40 ,స్టీల్ గ్లాస్సెస్ ను స్వచ్ఛందంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు పెద్ద చల్మెడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సంతోష్ కుమారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కొరకు సర్పంచ్ కృషి చేస్తున్నందున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ దాదాబాయి బాలకృష్ణ జోషి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. వారు కష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. అదేవిధంగా( సిడిపిఓ )చంద్రకళ మాట్లాడుతూ మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ రాధాబాయి బాలకృష్ణ జోషిని అభినందించారు. మునిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లోడి సుధాకర్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు గ్రామంలో చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు అసద్ పటేల్, ఉపాధ్యాయులు పెద్దాపురం దుర్గయ్య, కృష్ణకుమారి, అమర అమ్మ, విజయ్, భాస్కర్, రవీందర్, పిఎస్ హెచ్ఎం అజయ్ కుమార్, గ్రామ అధ్యక్షులు ప్రభాకర్, ఇస్మాయిల్ బి ఎల్ ఓ, రేణుక ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నల్లగండ్లలో శుభప్రదం షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన సినీ నటి శృతి హాసన్







తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 3:

శేరిలింగంపల్లి నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన శుభప్రదం షాపింగ్ మాల్‌ను ప్రముఖ సినీ నటి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మాల్ పరిసరాలు సందడిగా మారాయి. ప్రారంభోత్సవం అనంతరం శృతి హాసన్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, వాటిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.సంప్రదాయ దుస్తులతో పాటు ఆధునిక, పార్టీ వేర్ దుస్తులు కూడా తనకు నచ్చుతాయని, సందర్భానికి అనుగుణంగా వాటిని ధరిస్తానని ఆమె పేర్కొన్నారు. శుభప్రదం షాపింగ్ మాల్‌లో అన్ని వర్గాల వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సంప్రదాయ, ఆధునిక వస్త్రాలు, మహిళలు, పురుషులు, పిల్లల కోసం విభిన్న రకాల దుస్తులు అందుబాటులో ఉన్నాయని మాల్ నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాల్ యాజమాన్యం, ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెఫ్ రణవీర్ బ్రార్‌తో ఫిలిప్స్ వన్‌చెఫ్ బిర్యానీ ప్రీమియర్ లీగ్ ముగింపు







తెలుగు జ్యోతి హైదరాబాద్, జులై 3:

హైదరాబాద్‌లోని విజయ్ సేల్స్‌లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేతో ఫిలిప్స్ డొమెస్టిక్ అప్లయన్సెస్ తయారీ సంస్థ 'వర్సుని ఇండియా' చేపట్టిన 'వన్‌చెఫ్ బిర్యానీ ప్రీమియర్ లీగ్' విజయవంతంగా ముగిసింది. భారతీయ బిర్యానీ సంప్రదాయాన్ని, దానిలోని వైవిధ్యాన్ని జరుపుకోవడానికి ఆహార ప్రియులు, కంటెంట్ క్రియేటర్లు, మీడియా మిత్రులు మరియు వంట నిపుణులు ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. ప్రముఖ సెలబ్రిటీ చెఫ్ రణవీర్ బ్రార్ మరియు ప్రముఖ తెలుగు నటి తేజస్వి మదివాడ ముఖ్య అతిథులుగా హాజరై, దేశవ్యాప్త ఓటింగ్ ద్వారా ఎంపికైన 'ఇండియాస్ ఫేవరెట్ బిర్యానీ'ని వేదికపై ప్రకటించారు. ఈ ప్రచారంలో హైదరాబాద్, అవధి, కోల్‌కతా, బాంబే, సింధీ, కశ్మీరీ, కాన్పురీ, బెంగళూరు మరియు గోవా ఫిష్ బిర్యానీలపై వినియోగదారులు చూపిన ఉత్సాహం, వారి మధ్య ప్రాంతీయ అభిమానాన్ని మరియు ఆరోగ్యకరమైన పోటీని పెంచింది. వన్‌చెఫ్ అనే వంట పరికరం, భారతీయ వంటకాలకు అవసరమైన అన్ని పనులను ఒకే చోట సులభంగా చేయగలదని ఈ వేదిక ద్వారా తెలియజేశారు. గ్రాండ్ ఫినాలేలో నిర్వహించిన లైవ్ డెమో ద్వారా, రకరకాల ప్రాంతీయ వంటకాలను ఇంట్లోనే సులభంగా ఎలా తయారు చేసుకోవచ్చో చూపించారు. ఈ సందర్భంగా వర్సుని ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పూజా బైడ్ మాట్లాడుతూ, ఆహారంతో ప్రజలకు ఉన్న లోతైన భావోద్వేగ అనుబంధాన్ని ఈ లీగ్ వేడుకగా మార్చిందని పేర్కొన్నారు. భారతీయ వంటిళ్ల రోజువారీ వాస్తవాల నుండి స్ఫూర్తి పొందిన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, వినియోగదారులకు అర్థవంతమైన అనుభవాలను అందించాలనే తమ నిబద్ధతను వర్సుని ఇండియా కొనసాగిస్తుందని సంస్థ స్పష్టం చేసింది. హైదరాబాద్ బిర్యానీ భారతీయులకు అత్యంత ఇష్టమైన బిర్యానీగా నిలిచింది.

## వనపర్తి మేఘన బిశివరాజ్ పెళ్లి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

కొండాపూర్, గంగారం గ్రామానికి చెందిన వనపర్తి సుజాత నర్సింలు గంగారం మాజీ సర్పంచ్ వారి కుమార్తె వనపర్తి మేఘన-శివరాజ్ వారి పెళ్లి ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని తాళ్లపల్లి, కె ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈరోజు నిర్వహించారు. ఆ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, వారితోపాటు రాష్ట్ర బి ఆర్ యస్ యువ నాయకులు చింతా సాయినాథ్, కాసాలా బుచ్చిరెడ్డి సి డి సి మాజీ చైర్మన్, గోప్లారం డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిషన్ మాజీ డైరెక్టర్, ఎం విటల్ కొండాపూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ కొండాపూర్ మండల అధ్యక్షులు, పి పాండురంగం మాజీ సర్పంచ్, కే శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు, ఎండి రుక్మొద్దీన్ మాజీ సర్పంచ్, జగదీష్ మాజీ సర్పంచ్, జి నవీన్ బి ఆర్ ఎస్ నాయకులు, గంగారం రవీందర్, డి అరుణ్ కుమార్, డీ విజయ్ కుమార్, జంగం శేఖర్, తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుబ్బ లింగం గుప్తను పరామర్శించిన కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 3

హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన గుబ్బ లింగం గుప్తను కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లింగం గుప్త కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయం అందించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాదారం అనురాధ కృష్ణ గౌడ్ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో సీడీ తండాలో అభివృద్ధి

**టీజేఐఐ సి 12 లక్షలతో సీసీ రోడ్డు పనులకు తాండ వసూలు**

**కలిసి ప్రారంభించిన సర్పంచ్ గబ్రు చౌహాన్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 3





నందిగామ మండలంలోని సీడీ తండాలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో మంజూరైన రూ. 12 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ గబ్రు చౌహాన్, తాండవాసు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తండాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో సీడీ తండా రూపురేఖలు మారుతున్నాయని అన్నారు.సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రూప్‌సింగ్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను నాయక్, వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్, మేగవత్ నాగేష్ నాయక్, పత్తి శ్రీను నాయక్, మరియు పాత్లావత్ కిషన్ నాయక్, తండా పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి...








విశాఖపట్నం రేంజ్ ఐజీ శ్రీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్...!
ఆమదాలవలస పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ , శ్రీకాకుళం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ తో కలిసి ఆమదాలవలస,పోలీస్ స్టేషన్‌లను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్‌లలో నిర్వహిస్తున్న జనరల్ డైరీలు, ఎఫ్‌ఐఆర్‌లు, కేసు డైరీలు, స్టేషన్ రికార్డులు, మాల్ఖానా నిర్వహణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత, డిజిటల్ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, నేరాల దర్యాప్తు తీరు, మహిళలు మరియు చిన్నారులకు సంబంధించిన కేసుల విచారణ, సీసీటీఎన్ఎస్ నమోదులు తదితర అంశాలను ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే పోలీస్ స్టేషన్‌లలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, ఫిర్యాదులపై స్పందన తీరు, బాధితులకు అందిస్తున్న సహాయం, పోలీసు సిబ్బంది పనితీరు, క్రమశిక్షణ, స్టేషన్ నిర్వహణ ప్రమాణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రతి కేసును నాణ్యతతో దర్యాప్తు చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా సేవలు అందించాలని తెలిపారు. నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, రికార్డుల నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనలకు అనుగుణంగా పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు, నేర నియంత్రణ, దర్యాప్తు నాణ్యత, ప్రజా సేవల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ తనిఖీలలో టౌన్ డీఎస్పీ వివేకానంద సంబంధించిన పోలీసు అధికారులు పాల్గొనారు.

## విష్ణువర్ధన్ రెడ్డి అవకాశవాద రాజకీయాలు మానుకోవాలి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 3



కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ అంశంపై రాజకీయ విమర్శలు చేయకుండా ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు.సిద్దాపూర్‌లో ప్రతిపాదిత ఘన వ్యర్థాల నిర్వహణ (డంపింగ్ యార్డ్) ప్రాజెక్టుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తారని తెలిపారు.ఎంపీగా గెలిచిన తర్వాత డీకే అరుణ సిద్దాపూర్ ప్రాంతానికి ఏం చేశారో ముందుగా చెప్పాలని శేఖర్ రెడ్డి ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో ఆమె పాల్గొన్నారా అని నిలదీశారు.ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక సూచనలు చేయాల్సిన ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఒప్పుకోబోమని, అవసరమైతే ప్రజల కోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

# సుచిత్రలో జోయాలుక్కాస్ డైమండ్ జ్యువెల్ షో ప్రారంభం






తెలుగు జ్యోతి న్యూస్ సుచిత్ర :జులై 3

ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ సుచిత్ర బ్రాంచ్‌లో నిర్వహిస్తున్న లి'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్ షో'లిను ప్రముఖ సినీనటి మాళవిక శర్మ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు, ఆభరణాల ప్రియులు ప్రదర్శనను సందర్శించారు.జూలై 3 నుంచి 19 వరకు నిర్వహించనున్న ఈ డైమండ్ జ్యువెల్ షోలో దేశ, విదేశాల నుంచి ఎంపిక చేసిన అత్యాధునిక డిజైన్ల డైమండ్ ఆభరణాలను ప్రదర్శనకు ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. డైమండ్ నెక్లెస్‌లు, రింగులు, చెవిపోగులు, బ్రేస్‌లెట్లు తదితర ప్రత్యేక కలెక్షన్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, నాణ్యత, విశ్వసనీయతకు సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్లతో కూడిన డైమండ్ ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రదర్శన సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన రాయితీలు కూడా అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ అరుదైన అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని జోయాలుక్కాస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## పెట్ ఫోక్ -- భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పెట్ కేర్ బ్రాండ్లలో ఒకటి






కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్‌లో వినూత్నమైన గ్రూమింగ్ ౹ాణ ప్రారంభం

తెలుగు జ్యోతి జూలై 3 కొండా పూర్ ;ముఖ్య అతిథులు:

శ్రీమతి సునీతా భగవత్, IFS -- వైస్ చైర్మన్ & MD, TGFDC (తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్)

శ్రీ లక్ష్మణ్ రంజీత్ నాయక్, IFS, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎకో టూరిజం, TGFDC

వీరి చేతుల మీదుగా పెట్స్ కోసం లి పెట్ ఫోక్ఇన్నోవేటివ్ గ్రూమింగ్ పాడ్ ఘనంగా ప్రారంభమైంది.

**పెట్ ఫోక్ ముఖ్య వివరాలు:**

2027 మధ్య నాటికి భారతదేశ వ్యాప్తంగా 100 పెట్ ఫోక్అవుట్‌లెట్లను ప్రారంభించాలని లక్ష్యం

**పెట్ ఫోక్ గ్రూమింగ్ POD లో అందుబాటులో ఉన్న సేవలు:**

- పెట్ గ్రూమింగ్
- రోజువారీ పెట్ కేర్ సొల్యూషన్స్
- పెట్ వెల్‌నెస్
- పెట్ న్యూట్రిషన్

: శ్రీమతి సునీత భగవత్, IFS -- వైస్ చైర్మన్ & M.D, TGFDC (తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) మరియు శ్రీ లక్ష్మణ్ రంజీత్ నాయక్, IFS, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఈకో టూరిజం, TGFDC (తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) తో పాటు పెట్‌ఫోక్ నుండి శ్రీ లక్ష్మీకాంత్ పుదుచ్చేరి, అరుణా రెడ్డి ఒ శ్రవణ్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌లో పెట్‌ఫోక్ ఇన్నోవేటివ్ పెట్ గ్రూమింగ్ పాడ్ గ్రాండ్ లాంచ్‌లో పాల్గొన్నారు.

# టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ వార్షిక వేడుక

తెలుగు జ్యోతి జూలై 3 హైదరాబాద్ :స్పర్శ 2026: విద్యతో జీవితాల్లో మార్పు

హైదరాబాద్: టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ తన వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ 'స్పర్శ 2026'ను ఘనంగా నిర్వహించింది. "రియల్ స్టోరీస్, రియల్ ఛేంజ్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమం, విద్య ద్వారా జీవితాలను మార్చగల శక్తిని చాటిచెప్పింది. ఈ స్ఫూర్తిదాయక సాయంత్రానికి తెలంగాణ మాజీ ఐటీ శాఖ మంత్రి, దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కె. టి. రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి, బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు శ్రీమతి అమల అక్కినేని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాక్సెన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డా. రాల్ విల్లమరిన్ రోడ్రిగెజ్ గెస్ట్ ఆఫ్ హానర్‌గా హాజరై కార్యక్రమానికి వన్నెతెచ్చారు.

విద్య ద్వారా వచ్చిన నిజమైన మార్పుల కథలను వేడుక చేసుకున్న స్పర్శ 2026, సమాజంలో సానుకూల పరివర్తనకు విద్యే మూలమని మరోసారి నిరూపించింది.

**శీర్షిక**





తెలంగాణ మాజీ ఐటీ మంత్రి ఒ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కె.టి. రామారావు (కేటీఆర్) గారు, టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్‌కు చెందిన మిస్ విభూతి జైన్, మిస్ రీనా హిందోచా మరియు టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ బాలికలతో కలిసి, శుక్రవారం హైదరాబాద్‌లోని షైక్‌పేట్, ఫిల్మ్ నగర్‌లోని జెఆర్‌సి కన్వెన్షన్‌లో టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ వార్షిక ప్రధాన కార్యక్రమం 'స్పర్శ 2026'లో పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదుబి(ఎస్ ఐ ఆర్) పై అవగాహన కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రసంగంలోని ముఖ్య అంశాలు...

తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా పి ఎస్ ఆర్ గార్డెన్ లో సభ్యత్వ నమోదు, ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడిన అవగాహన కల్పించిన తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రివర్యులు , శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన చింతా ప్రభాకర్ బి ఆర్ ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు. వారు మాట్లాడుతూ హరీష్ అన్న అంటే ఒక ప్రవాహం, ఆ ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తే ఎలా ఉప్పొంగుతుందో, ఆయనపై మన అభిమానం అంతే ఉప్పొంగుతుంది అన్నారు. పార్టీకి మనమే బలంబి మనమే బలగం, ప్రతి కార్యకర్త పార్టీకి అండగా నిలవాలి. ఎక్కడ అధైర్య పడకుండా అందరం ఐక్యంగా ధైర్యంగా పోరాటం చేద్దాం అన్నారు, హరీష్ అన్న మనందరికీ కొండంత ధైర్యం అని తెలియజేశారు. నా విజయానికి సైనికుల్లా పనిచేసి తామే అభ్యర్థులమని భావించి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాం అన్నారు. హరీష్ అన్న ఉంటే ప్రత్యర్థుల గుండెల్లో గుబులు మొదలవుతాదన్నారు. మనమందరం కేసీఆర్ సైని కులం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారు. తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది అని తెలియజేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైంది. ప్రజల ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది, కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలి అని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్, శివకుమార్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్, క్రాంతి కిరణ్ మాజీ శాసనసభ్యులు, చంద్ర గౌడ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఏ అకీమ్ రాష్ట్ర నాయకులు, పి నరహరి రెడ్డి గ్రంథాలయ మాజీ చైర్మన్, కాసాల బుచ్చిరెడ్డి మాజీ సి డి సి చైర్మన్, విజయేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, పి శివరాజ్ పార్టీలు రాష్ట్ర నాయకులు, చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఎన్ బిక్షపతి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, ఎస్.కె సాబీర్ మాజీ కౌన్సిలర్, ఏం విటల్, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి, కే శ్రీధర్ రెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు



కార్యవర్గ సభ్యులు, పట్టణ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు మాజీ సర్పంచ్ లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, గ్రామ బూతులెవల్ కన్వీనర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి

జులై 3హైదరాబాద్ నాంపల్లి

తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, తెలుగు సంస్కృతి పరిరక్షకులు ,విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. విద్యార్థులు క్యాంపస్‌లో శాంతియుతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, దాదాపు 30 మందికి పైగా పోలీసులు లాఠీలతో క్యాంపస్‌లోకి ప్రవేశించి మోహరించారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. “మేము విద్యార్థులమా? లేక రౌడీలమా, కబ్జాదారులమా, సంఘవ్యతిరేక శక్తులమా?” అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ వ్యక్తికి మద్దతుగా వ్యవహరించడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.దాదాపు 2,500 మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలుగు



విశ్వవిద్యాలయాన్ని ప్రైవేట్ వ్యక్తుల ప్రభావం నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ తెలుగు, సంస్కృతిక ద్రోహి తిరుమల రావు వ్యక్తిగత సామగ్రిని వెంటనే క్యాంపస్ నుంచి తొలగించాలని, ఆద్యకళ ఆక్రమణలో ఉన్న గదులను తక్షణమే తెలుగు విశ్వవిద్యాలయానికి అప్పగించాలని కోరారు.తెలుగు భాష, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి క్యాంపస్‌లోనే కొనసాగాలని, దానిని పరిరక్షించి అభివృద్ధి చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిరక్షణ సమితి సభ్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, బాచుపల్లి మరియు వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోని విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు కూడా ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. నాంపల్లి క్యాంపస్‌ను పరిరక్షించాలని, తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లిలోనే కొనసాగాలని వారు డిమాండ్ చేశారు. అలాగే తిరుమలరావు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విశ్వవిద్యాలయ పరిరక్షణ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.”తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడుకుందాం -- నాంపల్లిలోనే కొనసాగిద్దాం, పరిరక్షిద్దాం, అభివృద్ధి చేద్దాం” అనే నినాదాలతో మొదటి రోజు రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగాయి.

# రామప్రభు చే జెడ్పీహెచ్ఎస్ మియాపూర్ ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ పంపిణీ..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 3:

మియాపూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో కుర్చీలు, టేబుళ్లు ఇతర ఫర్నిచర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సేవే ధ్యేయంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ విద్య, వైద్యం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ఖాన్ మాట్లాడుతూ రామప్రభు విద్యార్థుల సంక్షేమాన్ని ఎల్లప్పుడూ ముందుంచుకుని ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. పాఠశాలకు ఉపయోగపడే ఫర్నిచర్‌ను అందించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి విశేష సహకారం అందించారని పేర్కొంటూ, పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ఖాన్, ఉపాధ్యాయులు, రామ్ రెడ్డి, శ్రీను, సాయి గౌడ్, శేఖర్, శ్రీరామ్, ఏఆర్‌పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, మీడియా మిత్రులు , పలువురు




ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

## గూడూరు గ్రామంలో అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి..



ఓటు హక్కు కోల్పోవద్దు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 3

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కొత్తూరు మండలం గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటర్లు ఫారాలను సక్రమంగా నింపి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా దయానంద్ గుప్తా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోవద్దన్నారు. అలాగే అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా చూసేందుకు ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చి ఒక ఫారాన్ని ఓటర్ల వద్ద ఉంచి, మరొక ఫారాన్ని సేకరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, వార్డ్ సభ్యులు, గట్టు లక్ష్మి, చంద్రయ్య, మైలారం దేవేందర్, పెండ్లిమడుగు అరవింద్ గౌడ్, మాజీ సర్పంచ్ మైలారం మనీలా సంజీవ, రేషన్ డీలర్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం విశాల్, మల్కాపురం మల్లేష్, క్యాసారం రాజు మధుసూదన్ రెడ్డి కుమ్మరి యాదయ్య మైలారం జంగయ్య, బెస్త కృష్ణయ్య సాకలి నవీన్ మైలారం సంతోష్ మైలారం దయాకర్ మైలారం కుమార్ మైలారం అశోక్ గుండు సతీష్ వడ్డే హనుమంతు ఉప్పల వెంకటేష్ మైలారం జంగయ్య మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధిష్టాన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొటపటి మురళి

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 3



సీఎం సి పరిధిలోని నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 273 వ డివిజన్ అధ్యక్షుడిగా కొటపటి మురళి ని నియమించడంతో వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నా మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. రాబోవు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు నాకు ప్రతి విషయంలో అండగా నిలిచిన ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు

## సంగారెడ్డి పట్టణంలోని( పీఎస్ఆర్) గార్డెన్ లో సభ్యత నమోదు,( ఎస్ ఐ ఆర్) అవగాహన సమావేశం నిర్వహించారు.

తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు.

తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణం (పిఎస్ఆర్ )గార్డెన్ లో బి.ఆర్.ఎస్ సభ్యత నమోదు, సమ్మేళనం మరియు( ఎస్ ఐ ఆర్) అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడి అవగాహన కల్పించిన మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రివర్యులు ,శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్. ఈ సమావేశంలో చింతా ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యులు పాల్గొని గత శాసనసభ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి నన్ను గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు . పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొని పార్టీని పటిష్టం చేయడానికి అందరం కృషి చేద్దామన్నారు. పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ సమావేశంలో సభ్యత నమోదు గురించి మాట్లాడినారు, ఎస్ ఐ ఆర్, సవరణ, నమోదు కార్యక్రమంలో బూత్ లెవెల్ కన్వీనర్లు కీలక మన్నారు. బూతు లెవల్ ఆఫీసర్ తో కలసి బూత్ ఇన్చార్జిలు కలిసి ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి అన్నారు. ఈ సమావేశంలో , శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండల పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల పట్టణ కార్యవర్గం సభ్యులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,మాజీ సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, బూతు లెవల్ ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# ఏడు ప్రత్యేక బృందాలతో జూలై నెలంతా 'ఆపరేషన్ ముస్కాన్-12'

**బాలల రక్షణకు పోలీస్ భరోసా**

**దర్పణ్' అస్త్రంతో చిన్నారుల వేట**

తెలుగుజ్యోతి, సైబరాబాద్ జులై 3:




సమాజంలో చిన్నారులకు భద్రత కల్పించే బాధ్యత అందరిదీ. అందుకే వీధి బాలలు, బాలకార్మికులు, భిక్షాటన చేసే పిల్లలను రక్షించేందుకు సైబరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ముస్కాన్-12' పేరుతో నెల రోజుల ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం సీపీ కార్యాలయ ఆడిటోరియంలో అన్ని శాఖలతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించి పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, జూలై 1 నుంచి 31 వరకు జరిగే ఈ ఆపరేషన్‌లో ప్రతి బృందంలో ఒక ఎస్సై, మహిళా కానిస్టేబుల్ సహా ఐదుగురు పోలీసులు ఉంటారన్నారు. మొత్తం ఏడు బృందాలు హాట్‌స్పాట్లలో తనిఖీలు చేస్తాయని, బాలకార్మిక వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలిస్తామని హెచ్చరించారు. పిల్లల ఆచూకీ కోసం టెక్నాలజీని వాడుతున్నాం. తప్పిపోయిన పిల్లల ఫోటోలను 'దర్పణ్' యాప్‌లో అప్‌లోడ్ చేస్తే దేశవ్యాప్తంగా మ్యాచ్ అవుతుంది' అని డీసీపీ కె. సృజన వివరించారు. ఈ ఆపరేషన్‌ను డీసీపీ సృజన పర్యవేక్షిస్తుండగా, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ యాదయ్య గౌడ్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ కృష్ణప్రసాద్, లేబర్ అధికారి సాహితి, మూడు జిల్లాల డీసీపీఓలు ప్రవీణ్ కుమార్, ఇంతియాజ్, రత్నం, సీడబ్ల్యూసీ సభ్యులు రాజారెడ్డి, వెంకటేశం, వైద్యాధికారి హలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు వెల్లువా



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 3

సిఎంసి పరిధిలోని నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ డివిజన్ (276) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి ) కి276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీనాయకులు,అభిమానులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేను ప్రగతి నగర్ సమస్యలపై నిరంతరం ప్రజల నుండి తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి, కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి నేను కృషి చేస్తానన్నారు. ప్రగతి నగర్ డివిజన్లో ఎవరికి ఏ సమస్య ఉన్న మా కార్యాలయంకు వచ్చి ఫిర్యాదు చేసిన వెంటనే వాటి పరిష్కారానికి నేను కృషి చేస్తానని తెలిపారు. ప్రగతి నగర్ లో ఏ కాంగ్రెస్ పార్టీ నాయకుడికైనా సమస్య ఉంటే వాటిని నా వద్దకు తీసుకొని రావాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ అభివృద్ధికి అందరం కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముమ్మరంగా SIR సర్వే



తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 3:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్‌లో ఉన్న ఆర్‌జీకే కాలనీ, పాపిరెడ్డి కాలనీ, గోపీనగర్ ప్రాంతాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ SIR) సర్వే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ మార్గదర్శకత్వంలో బీఎల్ఏ ఏజెంట్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలిస్తున్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకుంటూ, ప్రజలకు ఓటరు నమోదు, మార్పులు, సవరణలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటరు హక్కులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలాSIR సర్వేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# డాక్టర్ (ఆర్ ఎస్ పి )కి భద్రత కొనసాగించాలని సంగారెడ్డి జిల్లాలో స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో భారీ నిరసన ర్యాలీ.






తెలుగు జ్యోతి న్యూస్ జులై 3 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కు భద్రత కొనసాగించాలని సంగారెడ్డి జిల్లాలో కార్యకర్తలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు బిబిపేట్ కే రాజు స్వేరో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ ఆర్ ఎస్ పి పై వారి కుటుంబం పై కావాలని చేస్తున్న కుట్రలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ముందున్న సెక్యూరిటీని కొనసాగించాలని లేనిపక్షంలో నిరసనలు ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్, శేఖర్, స్పోక్స్ పర్సన్ మల్లేష్ గౌడ్, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిత, రాములు, సురేష్, రవి, సంపత్, ప్రణీత్, దేవన్న, సల్మాన్, యాదు, పని, అంకిత్, సాయి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ డి జి పి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తొలగించిన సెక్యూరిటీని వెంటనే పునరుద్ధరించాలి.

**సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ కి వినతి పత్రం సమర్పించిన కాశపాగ ఇమ్మయ్య.**

తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి ప్రతినిధి.




సంగారెడ్డి జిల్లా, మాజీ డిజిపి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తొలగించిన సెక్యూరిటీని వెంటనే పునరుద్ధరించాలని, సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పి కి వినతి పత్రం ఇచ్చిన సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మానిటరింగ్ డైరెక్టర్ కాశపాగా ఇమ్మయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పోలీస్ డిపార్ట్మెంట్ లో అహర్నిశలు కష్టపడి పనిచేసిన సందర్భంలో ఆయనకు ప్రాణహాని ఉందని గమనించిన అప్పటి ప్రభుత్వం బుల్లెట్ ప్రూఫ్ వాహనం సమకూర్చింది, అలాగే సెక్రటరీని పెంచడం జరిగింది అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు ఉన్న సెక్యూరిటీని తొలగించి భవిష్యత్తులో ఆయనకు ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది కాబట్టి వెంటనే ఆయనకు ఉన్న అన్ని వసతలను కల్పించాలని కోరుతూ, సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పి లావణ్య కు వినతిపత్రం సమర్పించడం జరిగింది అన్నారు. గతంలో ఉన్న సెక్రెటరీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మునిపల్లి మండల నాయకులు ఆనందరావు, వట్టిపల్లి నాయకులు కే కుమార్ పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ జులై 3 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో నీ ,పి ఎస్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన కార్యక్రమం మరియు బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత నమోదు అంశంపై బి ఎల్ ఏ ల సమావేశానికి సమయానికి వచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్. మీ అందరి సహకారం, క్రమశిక్షణ ,పార్టీ పట్ల ఉన్న అంకితభావం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి అన్నారు. భవిష్యత్తులో నిర్వహించే ప్రతి పార్టీ కార్యక్రమాన్ని కూడా ఇదే స్ఫూర్తితో ఐక్యతతో ఉత్సాహంతో విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి.

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**

తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

యువత ఉద్యోగుల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ముందుకు సాగాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో బి.ఆర్.ఎస్ యువనేత పాదాల జహంగీర్ ఏర్పాటుచేసిన కామదేనువు పాలకేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థికంగా తొక్కుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. పట్టుదలతో కొనసాగిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తులు, పాల వ్యాపారానికి మంచి ఆదరణ ఉందని, ఇలాంటి వ్యాపారాలను యువత ప్రోత్సహించాలని అన్నారు. ఈ కేంద్రం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సి జి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం నిర్వహించిన టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.





తెలుగు జ్యోతి న్యూస్ 3 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం, పోట్ పల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పులతో నిర్మలా జగ్గారెడ్డికి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా తూర్పు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల చిరకాల వాంఛ సొంతింటి కల నెరవేరుతుండడంతో సంతోషంగా ఉందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల గృహనిర్మానం శరవేగంగా కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ బిల్లులు మంజూరులో ఎక్కడ జాప్యం కాకుండా నిర్మాణానికి అనుకూలంగా నిధులు విడుదల అవుతున్నాయి అన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల గృహ గృహప్రవేశాలు జరిగాయని, ఇందిరమ్మ ఇంటికి ఇప్పటికీ దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు వెంటనే చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పొట్టి పల్లి గ్రామ సర్పంచ్ గొల్ల రాములమ్మ లక్ష్మయ్య, కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ సిద్ధన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.




తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# బాల్కంపేటలో ఘనంగా ప్రారంభమైన 'ది పార్క్ అరేబియన్ మండి'... ప్రకృతి ఒడిలో అరేబియన్ రుచుల ఆహ్లాదకర అనుభూతి -నీలం గురు ప్రసాద్

హైదరాబాద్ జులై 03(తెలుగు జ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ నగరంలోని బాల్కంపేటలో అరేబియన్ వంటకాల ప్రియులకు మరో ప్రత్యేక గమ్యంగా 'ది పార్క్ అరేబియన్ మండి' రెస్టారెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. హర్తారా కాంప్లెక్స్ మొదటి అంతస్తు, బాల్కంపేట రోడ్, అమీర్‌పేట్ వైన్ మార్ట్ ఎదురుగా, ఏఏఏ సినిమాస్ (సత్యం థియేటర్) సమీపంలో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను నీలం గురు ప్రసాద్, సౌజన్య, జలంధర్ యాదవ్, పవన్ కుమార్ యాదవ్, నిఖిల్ యాదవ్సంయుక్తంగాప్రారంభించారు. అరేబియన్ వంటకాల అసలైన రుచిని ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో ఆస్వాదించేలా రూపొందించిన ఈ రెస్టారెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పచ్చని మొక్కలు, అటవీ వాతావరణాన్ని తలపించే ఇంటీరియర్, ప్రశాంతమైన పరిసరాలు సందర్శకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తాయి. రెస్టారెంట్‌లో అత్యుత్తమ నాణ్యత



కలిగిన ఏ-1 బాస్మతి బియ్యంతో మాత్రమే మండి వంటకాలను సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి వంటకాన్ని అత్యున్నత ప్రమాణాలతో తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన చెఫ్‌ల పర్యవేక్షణలో సాంప్రదాయ అరేబియన్ రుచులను ఆధునిక శైలిలో వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యులు,



స్నేహితులతో కలిసి ప్రశాంతమైన వాతావరణంలో రుచికరమైన మండి వంటకాలను ఆస్వాదించేందుకు 'ది పార్క్ అరేబియన్ మండి'నిసందర్శిం చాలనినిర్వాహకులుఆహ్వానించారు. రుచి, నాణ్యత, పరిశుభ్రత, ఆతిథ్యానికి కొత్త నిర్వచనంగా నిలిచే ఈ రెస్టారెంట్ నగరంలోని ఫుడ్ లవర్స్‌కు ప్రత్యేక గమ్యస్థానంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం, తారకరామ నగరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాశ్ రెడ్డి తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటింటికీ నిర్వహిస్తున్న సర్వే, ఓటర్ల వివరాల ధృవీకరణ, దరఖాస్తుల స్వీకరణ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ -2026 లో భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల జాబితా కి ప్రస్తుత ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను నాణ్యమైన ఓటర్ల జాబితా తయారు చేయడమే లక్ష్యం అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అర్హత లేని పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మాత్రమే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో సర్వే పూర్తి చేసి ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఎ లు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా పర్యటన విజయవంతం...

**ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు కి రేణిగుంటలో ఘన వీడ్కోలు?**

**రేణిగుంట :** తిరుపతి జిల్లాలో మూడు రోజుల పాటు సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసింది. జిల్లాలో పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, ప్రజల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన ముఖ్యమంత్రి ఈరోజు తిరుగుప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఆయనకు గౌరవపూర్వకంగా సాదర వీడ్కోలు పలికారు.?మన కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ఆయన పడుతున్న తపన ప్రశంసనీయం. ఈ క్రమంలోనే, నిరంతరం ప్రజా సేవలో గడుపుతున్న ముఖ్యమంత్రి కి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.?చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాము. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి మేము నిరంతరం కట్టుబడి ఉంటాం.?ఈ వీడ్కోలు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కి ఘన వీడ్కోలు పలికారు. చంద్రబాబు పర్యటన విజయవంతం కావడం పట్ల జిల్లా అంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ఏపీని ఉక్కు రాష్ట్రంగా మారుస్తున్నాం సీఎం చంద్రబాబు నాయుడు

**చిత్తూరు :** రెండు దశాబ్దాల రాయలసీమ ప్రజల కల ఈరోజు నెరవేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సీమ ఖనిజ సంపద... సీమ అభివృద్ధికే వినియోగించాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని సున్నపురాళ్లపల్లిలో 'జేఎస్డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్' పనులు ప్రారంభించి నిజం చేశాం. దీనికి అనుబంధంగా 'నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు'కు, అలాగే విజయనగరం జిల్లాలోని 'జేఎస్డబ్ల్యూ పారిశ్రామిక పార్కు'కు కూడా శంకుస్థాపన చేసుకున్నాం. గత ప్రభుత్వంలో కేవలం శంకుస్థాపనలతో సరిపెట్టి ప్రజలను మభ్యపెడితే... మేం పనులు మొదలుపెట్టి రాయలసీమ స్టీల్ ప్లాంటుకు వాస్తవరూపం ఇస్తున్నాం. 2028 నాటికి ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్ నిర్మాణం పనులు ఈరోజు నుంచి జరుగుతాయి. స్టీల్ ప్లాంట్ రాకతో కడపజిల్లా వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా, వేలాది మంది యువతకు ఉద్యోగాలు దక్కుతాయి. అటు విశాఖ స్టీల్ ప్లాంట్, ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్... ఇటు జేఎస్డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్తో ఆంధ్రప్రదేశ్ను ఉక్కు రాష్ట్రంగా మారుస్తున్నాని అన్నారు.

## అప్పులపై సమాధానం చెప్పాల్సింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే

**ఉపముఖ్య మంత్రి భట్టి**

**హైదరాబాద్ :** కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల్లోనే గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి రూ.2,08,681 కోట్లు చెల్లించాం. అదే సమయంలో ఉద్యోగుల జీతాలు, రైతు భరోసా, సంక్షేమ పథకాలు నిరంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను స్థిరపరిచాం. అధిక వడ్డీ అప్పులను డెట్ రీస్ట్రక్చరింగ్ ద్వారా పునర్వ్యవస్థీకరించి, 2031-32 వరకు చెల్లించాల్సిన రూ.34,058 కోట్ల భారాన్ని రూ.11,915 కోట్లకు తగ్గించాం. దీంతో రాష్ట్ర ఖజానాకు రూ.22,142 కోట్ల ఆదా కలిగిందని అన్నారు. ప్రజల డబ్బును కాపాడుతూ, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నాం. పదేళ్ల పాలనలో రాష్ట్రంపై చేసిన అప్పులపై సమాధానం చెప్పాల్సింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. ఎఫ్ఆర్ బీఎం రుణాలు, ప్రభుత్వ హామీతో కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు, డిస్కంలు తదితర సంస్థలకు పెండింగ్లు కలిపి రాష్ట్రంపై రూ.8,21,651 కోట్ల భారం మోపింది

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఎలా పాత్ర కీలకం రాజేశ్వరరావు దేశ్పాండే.



తెలుగు జ్యోతి న్యూస్ మూడు జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బూతు లెవెల్ ఏజెంట్లు బిఎల్ఏల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర రావు దేశ్పాండే మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఏ ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ జాబితా నుంచి తొలగిపోకుండా ఉండాల్సిన బాధ్యత ప్రతి బి ఎల్ ఎ పై ఉందని ఆయన అన్నారు. ప్రతి అర్హుడి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో పాట సీనులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదారి అంజిరెడ్డి, వదిన మాణిక్ రావు బిజెపి నాయకులు, వెంకట నరసింహారెడ్డి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాఠశాలలు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపద మీ సొత్తు కాదు..

ప్రపంచ వారసత్వ ప్రదేశమైన తక్షశిలలోని రెండు చారిత్రక కట్టడాల వద్ద పాకిస్థాన్ చేపట్టిన పునర్నిర్మాణ పనులపై తీవ్ర దుమారం రేగింది. ఈ వ్యవహారంపై ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక విభాగం (యునెస్కో) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, భారత్ కూడా ఘాటుగా స్పందించింది. ఈ అంశంపై న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. వారసత్వ సంపద, ముఖ్యంగా యునెస్కో గుర్తించిన ప్రదేశాలు ఏ ఒక్క వ్యక్తికి లేదా దేశానికి చెందినవి కావని స్పష్టం చేశారు. "అవి మొత్తం ప్రపంచానికి చెందినవి. మన వారసత్వాన్ని కాపాడుకోవడం, పరిరక్షిం చడం అందరి సమిష్టి బాధ్యత" అని ఆయన అన్నారు. పురావస్తు కట్టడాల పరిరక్షణ నియమాలను పాకిస్థాన్ ఉల్లంఘిస్తోందన్న నివేదికలపై ఆయన ఈ విధంగా స్పందించారు. పాకిస్థాన్‌లోని ప్రముఖ పత్రిక 'డాన్' కథనం ప్రకారం, తక్షశిలలోని కట్టడాల సమగ్రతను దెబ్బతీసేలా ఉన్న పునర్నిర్మాణ పనులను వెంటనే వెనక్కి తీసుకోవాలని యునెస్కో పాక్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. లేనిపక్షంలో ఆ ప్రదేశాలను 'ప్రమాదకర జాబితా'లో చేర్చుతామని హెచ్చరించింది. అంతేకాకుండా, అనవసరమైన జోక్యం కారణంగా తక్షశిలను ప్రపంచ వారసత్వ జాబితా నుంచి తొలగించడానికి కూడా వెనుకాడబోమని యునెస్కో స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తక్షశిలలోని మొహ్రా మొరాదు, సిర్కాప్‌లో పంజాబ్ పురావస్తు శాఖ చేపట్టిన పనులపై సమాచారం, చిత్రాలను మూడో పక్షం పారిస్‌లోని పాక్ శాశ్వత ప్రతినిధికి పంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై జూన్ 12న యునెస్కో, పాక్ పురావస్తు శాఖ అధికారులు సంయుక్తంగా తక్షశిలను సందర్శించారు. నిర్మాణాలకు ముందు, తర్వాత తీసిన ఫొటోలు, వినియోగించిన మెటీరియల్‌పై ల్యాబ్ రిపోర్టులు సమర్పించాలని యునెస్కో కోరింది. ప్రపంచ వారసత్వ కట్టడాల పునరుద్ధరణలో సిమెంట్ వాడటం యునెస్కో నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ వివాదం కారణంగా ప్రపంచ వారసత్వ జాబితాలో మరో 24 ప్రదేశాలను చేర్చాలన్న పాకిస్థాన్ ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం



పాకిస్థాన్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల సరిహద్దులోని షెరనీ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ ప్రయాణికుల బస్సు, దానా సర్ ప్రాంతంలోని పర్వత రహదారిపై ప్రయాణిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా లోయలోకి దూసుకెళ్లింది. ప్రారంభంలో ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో బయలుదేరినప్పటికీ, మార్గమధ్యంలో మొరాయించిన మరో వాహనంలోని ప్రయాణికులను కూడా ఎక్కించుకోవడంతో మొత్తం ప్రయాణికుల సంఖ్య 48కి చేరింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే '1122' అత్యవసర సిబ్బంది, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని జోబ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాదంపై బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించగా, పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,



పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 3

షాద్‌నగర్‌లోని కేకే కన్వెన్షన్ హాల్‌లో కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన సంగూడెం జంగయ్య కుమార్తె సబితా -- రవికుమార్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్, సిద్దాపూర్ మాజీ సర్పంచ్ వడ్డే బాలయ్య, పెంజర్ల టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మామిడి, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బ్యాగ్ రాజు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్‌కు ఘన సన్మానం





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 3

నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన దేపల్లి కుమారస్వామి గౌడ్‌ను మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమ్మెంతల హరి, ఆనందం, అంతయ్య కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేసే నాయకత్వాన్ని అధిష్టానం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. సన్మానానికి స్పందించిన నూతన మండల అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ, తనపై కాంగ్రెస్ పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో చేరవేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీహరి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ

తెలుగు జ్యోతి న్యూస్షాద్ నగర్ ప్రతినిధి జులై 3



నందిగామ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీహరి గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో శ్రీహరి గౌడ్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, జర్నలిజంలో శ్రీహరి గౌడ్ నిష్పక్షపాత ధోరణితో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విశ్వసనీయ పాత్రికేయుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలకు మరింత సేవ చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింహ, వార్డు సభ్యులు శివకుమార్, కిట్టు, నాయకులు చాకలి బాల్‌రాజు, రహిమత్ అలీ, అభిరెడ్డి, కేషమోని రామచంద్రి, కుమ్మరి సురేష్, అగ్గి కృష్ణ, పిట్టలగూడా రాజు, శ్రీశైలం, తడకల జంగయ్య తదితరులు పాల్గొని శ్రీహరి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బుకాయింపులు, అసత్యాలతో మోసం ఎన్నాళ్లు?

-మొదటిపేజీ తరువాయి

జరిగిన బొగ్గు మాయం ఆరోపణలపై తాము సీరియస్‌గా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.

వివిధ మార్గాల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని భట్టి విక్రమార్క అన్నారు. బుకాయింపులు, అసస్యలతో ఎన్నాళ్లు మోసం చేస్తారని మండిపడ్డారు. ఈ అప్పులపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని వెనక్కి తగ్గామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక, వడ్డీతో కలిపి రూ.2.08 లక్షల కోట్లను చెల్లించామన్నారు. 10 వడ్డీకి కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అప్పులు తెచ్చారన్నారు. వడ్డీల భారాన్ని తగ్గించేందుకు తాము అనేక చర్యలు చేపట్టినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కట్టాల్సిన వడ్డీని రూ.34 వేల కోట్ల నుంచి రూ.11 వేల కోట్లకు తగ్గించామన్నారు. రోడ్డుపై నిలబడి అడ్డగోలుగా రోజూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారన్నారు. సింగరేణి కోల్ బ్లాక్‌లను పెంచేందుకు చిన్న ప్రయత్నమైనా చేశారా అని భట్టి ప్రశ్నించారు.

**అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను కేటీఆర్, హరీశ్‌రావులు తక్కువ చేసి చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. హరీశ్‌రావు మంత్రిగా చేశాననే విషయం మర్చిపోయి అనేక విషయాలపై అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు



సోషల్ మీడియా ద్వారా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. వారు చెప్పే అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. నిశ్శబ్ధంగా ఉంటే వ్యవస్థలకు నష్టం చేసిన వాళ్లమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అబద్ధాల పునాదులపై పదేళ్లపాటు పాలన చేశారన్నారు. ఆ పార్టీ నేతలు కావాలని పదేపదే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఆ పార్టీ వారు అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కేసీఆర్ మాట్లాడాలని ఆయన సవాల్ విసిరారు. అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. "హాస్టల్ పిల్లలకు క్వాలిటీ వస్తువులు ఇవ్వాలనే టెండర్లు పిలిచాం. రూ.1,142 కోట్లకు టెండర్లు పిలిస్తే రూ.2 వేల కోట్ల అవినీతి అంటున్నారు. మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా. పదేళ్లపాటు దోపిడీ చేసింది ఎవరు కేసీఆర్ కాదా? రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేసీఆరే బయటకు వచ్చి మాట్లాడాలి. బాధ్యతగా పనిచేస్తున్న మంత్రులపై అభాండాలు సరికాదు. ఎవరి స్థాయి ఏమిటో వారు పోషించే పాత్రతో తెలుస్తుంది. మీరు చేసిన అప్పులు తీర్చేది కాళేశ్వరం కార్పొరేషనా, ప్రభుత్వమా. కీలక విషయాలపై కేసీఆర్ మాట్లాడాలి.. కేటీఆర్, హరీశ్‌రావు కాదు. మీరు చేసిన అప్పులు రాష్ట్రానికి పెనుభారంగా మారాయి"

**సింగరేణి బొగ్గు ఆరోపణలపై విచారణకు ఆదేశం**

సింగరేణికి నష్టం కలిగించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. కోల్‌బ్లాక్‌లు తెచ్చుకునేందుకు కేంద్రంతో మాట్లాడుతున్నామన్న ఆయన సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లేందుకు అవకాశం లేదన్నారు. సింగరేణిపై కావాలనే బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణికి కొత్త బ్లాక్‌లు రాకుండా అడ్డుకున్నది కేటీఆర్, హరీశ్‌రావులేనని భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణిలో బొగ్గుమాయమైందని కేటీఆర్, హరీశ్‌రావులు చేసిన ఆరోపణలపై స్పందించిన భట్టి విక్రమార్క వాటిపై విచారించాలని ఆ సంస్థ విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు. సింగరేణికి నష్టం కలిగిస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలేనని ఆయన తెలిపారు.

# రైతు భరోసా నిధుల విడుదలలో మరోసారి రేవంత్ ప్రభుత్వం రికార్డు

-మొదటిపేజీ తరువాయి

ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు రైతుభరోసా సాయాన్ని పొందారని మంత్రి తెలిపారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఇప్పటికే మొదటి మూడు విడతలలో 4 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు నిధులు విడుదల చేయగా, ఈ రోజు 4 నుండి 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులందరికీ రైతుభరోసా సాయం అందించమన్నారు. ఇప్పటివరకు రైతుభరోసా పథకం కింద మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.5402.37 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

# సందిగ్ధంలో అన్నదాతలు



-మొదటిపేజీ తరువాయి

వానాకాలం సాగు సందిగ్ధంలో పడింది. కనీసం పది శాతం వరకు కూడా విత్తనాలు పడలేదు. జలాశయాల్లో నీటినిల్వలు సరిపడా లేకపోవడంతో వరిసాగుకు నీరందే పరిస్థితి లేదు. బావులు, బోరుబావుల్లో నీరు అంతంత మాత్రమే ఉండటంతో పంటలు వేయాలా వద్దా అని అన్నదాతలు సందిగ్ధంలో ఉన్నారు. ఇప్పటికే వరినార్లు పోసి, పత్తి విత్తనాలు నాటినా వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. "ప్రభుత్వం సన్నరకాల ధాన్యాలు సాగు చేయాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చెబుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో సాధ్యం కావట్లేదు. అధికారులు సన్నాలు వేయమని చెప్పారు. ఇప్పటికే సమయం అయిపోయింది. ఇప్పుడు విత్తనాలు నాటితే పంటపై ప్రభావం పడుతుంది. వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు కూడా లేవు. వరి బదులుగా ప్రత్యామ్నాయ పంటలకు మళ్లాలని అధికారులు చెబుతున్నారు. వర్షాలు ఎక్కువైనట్లయితే ప్రత్యామ్నాయ పంటలకు అనుకూలంగా ఉండదు. సన్నవడ్లపై రూ.500 అదనంగా ఇస్తామని చెబుతున్నారు. అవి మాకు ఎంతమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ఈ సన్నరకాల్లో 15 క్వింటాళ్ల కంటే అధిక దిగుబడి రావట్లేదు"

**అరుతడి పంటలే మేలు**

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు వేయాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నా రైతుల్లో స్పందన లేదు. వరిసాగుచేసిన భూముల్లో ముఖ్యంగా నల్లరేగడి నేలలో ఇతర పంటల సాగుకు యోగ్యంకాదని రైతులు చెబుతున్నారు. సన్నరకాల వరి పండించేందుకు కర్షకులు మొగ్గు చూపుతున్నారు. వరి తర్వాత అధికంగా పత్తిని రైతులు సాగుచేసేవారు. రెండు లక్షల సాధారణ సాగు విస్తీర్ణానికి ప్రస్తుతం లక్షఎకరాల్లో వేశారు. భవిష్యత్‌లో వర్షభావ పరిస్థితులు తీవ్రమైతే రైతులు నష్టపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. "వర్షాభావ పరిస్థితుల వల్ల వరి పంటకు బదులుగా పప్పుదినులు, జొన్న, రాగి, సజ్జ లాంటి పంటలు సాగు చేయాల్సిందిగా రైతులకు సూచించాం. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డబ్ల్యూజీఎల్44, కేఎన్ఎం 7715, తెలంగాణ సోనా లాంటి విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగింది. నారు పోసుకునే రైతులు ముఖ్యంగా స్వల్పకాలిక సన్నరకాల వరి విత్తనాలను మాత్రమే సాగు చేయాలని సూచిస్తున్నాం" స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన : స్వల్పకాలిక, ఆరుతడి పంటలపై రైతువేదికల ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరించారు. ప్రభుత్వం సూచించినట్లుగా ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గుచూపితేనే ఎల్‌నినో ప్రభావం, నష్టాల నుంచి బయటపడే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

జరుగుతుందని చెప్పారు. అయితే ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం తగ్గిందని రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు.వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయని, 2026 జూన్ నెలలో దేశవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే సుమారు 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. ఇది ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత పొడి జూన్ నెలల్లో ఒకటిగా నిలిచిందని చెప్పారు.

తెలంగాణలో కూడా జూన్ నెలలో సుమారు 22 శాతం తక్కువ వర్షపాతం నమోదవడంతో పలు ప్రాంతాల్లో విత్తనాల విత్తడం ఆలస్యమైందన్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఎక్కువ భాగం మహారాష్ట్రలో ఉండటంతో అక్కడ కూడా వర్షాలు తక్కువగా కురవడం వల్ల తెలంగాణకు గోదావరి జలాల ప్రవాహం ఆలస్యమవుతోందని మంత్రి వివరించారు. నీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలిగే, ఎండలను తట్టుకునే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని, ముందుగా తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అనంతరం సాగునీటి అవసరాలను తీర్చేలా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం తక్కువగా కొనసాగితే సమర్థవంతమైన నీటి నిర్వహణ ఎంతో కీలకమని చెప్పారు.వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలను



ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పొడి వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటూనే నీటి వినియోగంలో సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, రైతుల సహకారంతో ఎల్‌నినో సవాళ్లను అధిగమించి తెలంగాణ వ్యవసాయం అభివృద్ధి పథంలో కొనసాగుతుందనే విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా గడ్డిపల్లి గ్రామంలో రూ.250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత పాఠశాల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. హుజూర్‌నగర్ పట్టణంలో రూ.7.25 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, రూ.4.50 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పనులను ఆయన పరిశీలించారు. అలాగే చిలుకూరు--జెర్రిపోతులగూడ మధ్య నిర్మించిన బీటీ రహదారిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

# దేశంలో తొలిసారిగా ఈ-వేలంలో విమానాన్ని విక్రయించిన ఈడీ




దేశంలోనే మొదటిసారిగా, ఓ కేసులో జప్తు చేసిన విమానాన్ని అధికారులు వేలం వేశారు. హైదరాబాద్ జోనల్ కార్యాలయానికి చెందిన అధికారులు హాకర్ 800ఎ రకానికి చెందిన విమానాన్ని ఎంఎస్‌టీసీ సంస్థ ద్వారా రూ. 3 కోట్లకు బహిరంగ వేలంలో విక్రయించారు. విమానం విక్రయంతో వచ్చిన సొమ్మును ఈడీ బాధితులకు చెల్లించనుంది. ఫాల్కన్ స్కామ్ లో నిందితులు దేశవ్యాప్తంగా 7056 మంది డిపాజిటర్ల నుంచి దాదాపు రూ.4215 కోట్లు సేకరించారు. మోసం వెలుగులోకి వచ్చేసరికి 4065 మంది డిపాజిటర్లు నుంచి దాదాపు రూ. 792 కోట్ల వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు.

**అసలేం జరిగిందంటే?**

హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే మెసర్స్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ స్కీమ్ పేరుతో ఒక నకిలీ వ్యాపారాన్ని తెరపైకి తెచ్చింది. పెట్టుబడి పెడితే భారీగా లాభాలు ఇస్తామంటూ నమ్మించి, వేలాది మంది అమాయక పెట్టుబడిదారుల నుంచి కోట్లు రూపాయలను వసూలు చేసింది. తీరా చూస్తే, అక్కడ ఎలాంటి ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ వ్యాపారమూ జరగలేదని, అది కేవలం ఒక బోగస్ స్కీమ్ అని అధికారులు తెల్చారు. ఈ మోసంపై సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో, ఈడీ రంగంలోకి దిగి పీఎంఎల్ఏ చట్టం కింద మనీలాండరింగ్ దర్యాప్తును ప్రారంభించింది. ఈ స్కామ్‌కు సూత్రధారి అయిన ఫాల్కన్ గ్రూప్ సీఎండీ అమర్‌దీప్ కుమార్, క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థతో పాటు ఇతరులపై ఈడీ గట్టి నిఘా పెట్టింది. దర్యాప్తులో భాగంగా 2025, మార్చి 7న ఈడీ హైదరాబాద్ జోనల్ అధికారులు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిందితుడికి చెందిన హాకర్ 800ఎ విమానాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సహ నిందితులైన సందీప్ కుమార్, శరద్ చంద్ర తోష్నివాల్, ఆర్యన్ సింగ్ ఛాబ్రా నిందితులను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. విమానాన్ని సీజ్ చేసిన తర్వాత, ఈడీ చట్టపరమైన అనుమతులను తీసుకుంది.

**ఈ వేలంలో రూ.3కోట్లు పలికిన విమానం**

గత ఏడాది ఆగస్టు 18 న విమానం జప్తును సమర్థిస్తూ పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ ఈడీ దరఖాస్తును ధృవీకరించింది. 2025 సెప్టెంబర్ 29 న నిందితులపై ఈడీ ప్రత్యేక కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 2025 నవంబర్ 20న జప్తు చేసిన ఆస్తులను విక్రయించేందుకు వీలు కల్పించే పీఎంఎల్ఏ రూల్స్ 2013 శిరూల్ 4(2)ఠి ప్రకారం విమానాన్ని వేలం వేసేందుకు అనుమతించాలని ఈడీ కోరగా, అడ్జుడికేటింగ్ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ అనుమతులతోనే చట్టపరమైన అన్ని అడ్డంకులను తొలగిన తర్వాత 2026 జూలై 1న రూ. 3 కోట్లకు విమానాన్ని వేలం వేశారు. అయితే కొనుగోలుదారు వివరాలు మాత్రం ఈడీ వెల్లడించలేదు.

# డంపింగ్‌యార్డులా మారిన బుల్కాపూర్ నాలా

హైదరాబాద్ నగరంలో వానొస్తే వరద ఖాయం. కాలనీలు మునగడం ఖాయం ఇది అందరికీ తెలిసిందే. ఇందుకు కారణాలు మాత్రం అనేకం. నాలాల ఆక్రమణ, ప్రజలు బాధ్యతను మరిచి చెత్తను వేయడం, నిర్వహణ లోపాలు ఇలా పలు కారణాలు ఉన్నాయి. ఇలా వరద ముంపునకు నగరంలో ఏ ప్రాంతం కూడా అతీతం కాదు. అత్యంత ఖరీదైన ప్రాంతాల గుండా పయనించే అతిపెద్ద 'బుల్కాపూర్ నాలా' పరిస్థితి ఇప్పుడు అత్యంత దయనీయంగా మారింది. ఎంతంటే అది చూడగానే డంపింగ్ యార్డ్ అనే అనుమానం వస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ కారణంగా కొన్నిచోట్ల 50 అడుగుల వెడల్పు ఉండాల్సిన నాలా పదోవంతు కంటే తక్కువకు క్షీణించింది.

**వరదనీరు వెళ్లేందుకు ఏకైక మార్గం**

హైటెక్ సిటీ పరిసరాలు హైదరాబాద్‌లో అత్యంత బిజీగా ఉండే ప్రాంతం. గండిపేట, కోకాపేట, మణికొండ, రాయదుర్గం, ఫిల్మ్‌నగర్, కృష్ణానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ఈ ప్రాంతాల్లో వానపడితే వరద వెళ్లడానికి ఉన్న ఏకైక మార్గం బుల్కాపూర్ నాలా. ఎక్కడో శంకర్‌పల్లి మండలం బుల్కాపూర్ వద్ద ప్రారంభమయ్యే ఈ నాలా దాదాపు 44కిలోమీటర్లు ప్రవహించి హుస్సేన్ సాగర్‌లో కలుస్తుంది. బుల్కాపూర్ నాలా ప్రవహించే ప్రాంతాల్లో ఆక్రమణలు పెరిగిపోవడం, చెత్తాచెదారం పేరుకుపోవడం, రిటైనింగ్ వాల్స్ లేనందున చినుకు పడితే ప్రజలకు అష్టకష్టాలు తెచ్చి పెడుతున్నాయి. ప్రధానంగా నాలాల్లో పెరుకుపోయిన వ్యర్థాలు వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. ఫలితంగా వరద నీరు సమీపంలోని నివాస ప్రాంతాలు, రహదారులు నీటమునుగుతున్నాయి.

**ఆక్రమణలతో తగ్గిపోయిన నాలా వెడల్పు**

బుల్కాపూర్ నుంచి కిందకి ప్రవహించే నాలా మోకిలాకు చేరుకుంటుంది. చుట్టుపక్కల గ్రామాలు మరుగు నీటి తరలింపునకు ఈ కాలువను వినియోగించుకుంటున్నారు.



నార్సింగి సమీపంలో నగరంలోకి ప్రవేశించే నాలా అక్కడి నుంచి ప్రముఖ, ఖరీదైన ప్రాంతాల గుండా ప్రవహిస్తుంది. ఖరీదైన ప్రాంతాలు కావడంతో నాలాకి ఇరువైపులా ఆక్రమణలు భారీగా పెరిగాయి. రాయదుర్గం, మణికొండ ప్రాంతాల్లో 50 అడుగుల వెడల్పు ఉండాల్సిన నాలా 10అడుగులకు తగ్గిపోయింది. బంజారాహిల్స్ సమీపంలోని సయ్యద్ నగర్‌లో నాలా వెడల్పు 3 అడుగులకు మించి లేదంటే ఆక్రమణలు ఎంతలా సాగాయో అర్థం చేసుకోవచ్చు. సమీపంలో నివాసభవనాలు నిర్మాణాలు జరగడం, వాటి వ్యర్థాలను నాలాలో వేయడం వంటి చర్యలతో కాలువ పూర్తిగా చెత్తతో నిండిపోయింది.

**నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలు**

బంజారాహిల్స్, అహ్మద్‌నగర్ ఫస్ట్ లాన్సర్ వద్ద దాదాపు 200అడుగుల మేర చెత్తాచెదారం విపరీతంగా పేరుకుపోయింది. పైభాగం నుంచి వచ్చే నీటి ప్రవాహంలో కొట్టుకొచ్చిన ప్రతివస్తువు ఇక్కడ ఆగిపోయి నీటి ప్రవాహనికి అడ్డంకి మారాయి. చెత్తచెదారంతో నిండిపోయిన నాలా డంపింగ్ యార్డ్‌లా కనిపిస్తుంది. ప్లాస్టిక్ వస్తువులు, బాటిళ్లు, గ్లాసులు, వైర్లు, చీపుర్లు,మాస్కులు, పరుపులు, దిండ్లు, దుప్పట్లు, హెల్మెట్లు, మద్యం బాటిళ్లు ద్విచక్ర వాహనాల విడిభాగాలు సహా ఎన్నో రకాల వ్యర్థాలు నాలాలో పేరుకుపోయాయి.

ఖైరతాబాద్ కూడలిని ఆనుకొని ఉన్న నాలా పైవంతెన వద్ద టన్నుల కొద్ది వ్యర్థాలు పేరుకుపోయాయి. దీన్ని గమనించిన హైడ్రా నెల రోజుల కిందే పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ సాయంతో తొలగించి తరలించింది. ఐనా మళ్లీ వ్యర్థాలు వచ్చి చేరాయి. ఈ చెత్తను ఇలాగే వదిలేస్తే వర్షకాలం నేపథ్యంలో వాహన రాకపోకలకు అవాంతరం కలుగుతుందని భావించిన హైడ్రా మళ్లీ తొలగింపు ప్రక్రియ చేపట్టింది. 3రోజుల పాటు జరిగిన తొలగింపులో10 ట్రాక్టర్ల మేర వ్యర్థాలు తరలించినట్లు జీహెచ్ఎంసీ సిబ్బంది చెబుతున్నారు. "ఖైరతాబాద్ నాలాలో చింతల్ బస్తీ, మాసాబ్ ట్యాంక్ పరిసరాల నుంచి చెత్త వచ్చి చేరుతోంది. ఈ చెత్తలో సోఫాలు, చాపలు, థర్మాకోల్, సీసాలు వంటివి ఉన్నాయి. ఇక్కడ రెండు రోజులుగా చెత్త తొలగించే పనులు జరుగుతున్నాయి. ఇప్పటికైతే కొంచెం కొంచెం క్లియర్ అవుతోంది. మొత్తం 9 ట్రాక్టర్ల చెత్తను తొలగించాం. ముందస్తు జాగ్రత్తగా అధికారులు ఇనుప జాలీలు ఏర్పాటు చేశారు. అయినా కొంతమంది ఇళ్లలో ఉండే చెత్తను నాలాలో వేస్తున్నారు. ఇప్పుడు వర్షాకాలం వస్తున్నందున మాకు చాలా ఇబ్బందిగా ఉంటుంది"-జీహెచ్ఎంసీ సిబ్బంది చెత్త పేరుకుపోవడం, వెడల్పు తగ్గడం, భవన వ్యర్థాలు కలవడం రిటైనింగ్ వాల్ లేకపోవడం వంటి సమస్యలతో నాలా ప్రవాహం ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపునకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# బేబీ బంప్‌తో వర్కౌట్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తాజా ఫోటో డంప్‌లో వర్కౌట్ చేస్తున్న వీడియో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా వీడియోలో ఆమె లుక్‌పై నెట్టింట విస్తృతంగా చర్చ జరుగుతోంది.తాజా వీడియోలో సమంత జిమ్‌లో అప్పర్ బాడీ వ్యాయామాలు చేస్తూ కనిపించింది. ఫిట్‌నెస్‌కు ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే సమంత, కఠినమైన వ్యాయామాలను ఎంతో నిబద్ధతతో పూర్తి చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రతి సెట్ అనంతరం కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ మళ్లీ వ్యాయామం కొనసాగించింది. అయితే, ఈ వీడియో నేపథ్యంలో సోషల్ మీడియాలో సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక ఊహాగానాలు కూడా వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉన్నారనే ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతూ రాగా, దీనిపై సామ్ క్లారిటీ ఇచ్చింది. ఇటీవల మా ఇంటి బంగారం సక్సెస్ మీట్‌లో తాను ప్రెగ్నెంట్ చెప్పుకొచ్చింది. అయితే ఫిట్‌నెస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భధారణ సమయంలో వ్యాయామం చేయాలనుకునే వారు తప్పనిసరిగా వైద్యుల సూచనలు, పర్యవేక్షణలోనే తగిన వ్యాయామాలు చేయాలి. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో, ఒకరికి అనుకూలమైన వ్యాయామం మరొకరికి సరిపోవాల్సిన అవసరం లేదు. మరోవైపు, సమంత తన కెరీర్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతోంది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ కొత్త అడుగులు వేస్తూ విభిన్న కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుతం ఆమె పంచుకున్న ఫిట్‌నెస్ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది.

# ‘బ్లాస్ట్’ దర్శకుడితో సినిమా?



తమిళ యాక్షన్ థ్రిల్లర్ ‘బ్లాస్ట్’ చిత్రంతో తొలి ప్రయత్నంలోనే టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు సుభాష్ కె రాజ్. అర్జున్, అభిరామి, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఓటీటీలో సైతం ఆదరణ చూరగొంటున్నది. దర్శకుడు సుభాష్ కె రాజ్ ఎంచుకున్న కాన్సెప్ట్, మేకింగ్‌స్టైల్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఈ యువ దర్శకుడితో హీరో నాని ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇదిలావుండగా నాని తాజా చిత్రం ‘ది ప్యారడైజ్’ షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఆయన సుజీత్ దర్శకత్వంలో ‘బ్లడీ రోమియో’ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే.



# సుకుమార్ - దేవిశ్రీ ప్రసాద్ కాంబోకి బ్రేక్.. రామ్ చరణ్ సినిమా నుండి డీఎస్పీ ఔట్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, క్రేజీ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రూపుదిద్దుకోబోతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం చ=జ17 మ్యూజిక్ డైరెక్టర్ మార్పుకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక సంచలన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ నుండి సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తప్పుకున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ ‘రంగస్థలం’ తర్వాత రాబోతున్న సినిమా కావడంతో, దేవిశ్రీ ఈ ప్రాజెక్ట్‌లో లేరనే ప్రచారం మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ షాకింగ్ మార్పు వెనుక ఇటీవల విడుదలైన ‘పుష్ప 2: ది రూల్’ చిత్రం సమయంలో తలెత్తిన కొన్ని క్రియేటివ్ డిఫరెన్సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. పుష్ప 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) మరియు రీ-రికార్డింగ్ పనులలో అనుకున్న సమయానికి అవుట్‌పుట్ రాకపోవడం, ఆ కారణంగా ఇతర మ్యూజిక్ డైరెక్టర్ల సేవలను సుకుమార్ ఉపయోగించుకోవాల్సి రావడం వంటి పరిణామాల వల్లే దేవిశ్రీతో సుకుమార్ బంధానికి బ్రేక్ పడిందని ఇండస్ట్రీ టాక్. ఈ క్రమంలోనే దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో సరికొత్త సంగీతాన్ని అందించేందుకు బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ శాశ్వత్ సచ్‌దేవ్‌తో పాటు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్స్ హర్షవర్ధన్ రామేశ్వర్ లేదా సాయి అభ్యంకర్ ల పేర్లను సుకుమార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2024 హోలీ సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించినప్పుడు పోస్టర్‌పై దేవిశ్రీ ప్రసాద్ పేరే ఉన్నప్పటికీ, తాజా మార్పులపై మైత్రీ మూవీ మేకర్స్ లేదా సుకుమార్ టీమ్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం సుకుమార్ స్క్రిప్ట్ వర్క్‌ను పక్కాగా సిద్ధం చేసే పనిలో ఉండగా, రామ్ చరణ్ తన ప్రస్తుత చిత్రం ‘పెద్ది’ పూర్తయిన తర్వాత దసరా సీజన్ ముగిశాక ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే అవకాశం ఉంది, అప్పటివరకు ఈ మ్యూజిక్ డైరెక్టర్ సస్పెన్స్‌కు తెరపడకపోవచ్చు.

# మళ్లీ గ్యాప్ తీసుకుంటే మా ఇంటికొచ్చి కొట్టండి



అక్కినేని కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ‘లెనిన్’ విడుదలైన వెంటనే ఇప్పటికే విన్న పలు కథల్లో మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయనున్నట్లు వెల్లడించారు. గత చిత్రం ఏజెంట్ తర్వాత ఎందుకు కనిపించలేదన్న ప్రశ్నకు కూడా అఖిల్ సమాధానం ఇచ్చారు.సినిమా విడుదలైన మూడు నెలల తర్వాత ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారి గాజు ముక్కలపై పడటంతో ఎడమ చేతికి తీవ్ర గాయమైందని తెలిపారు. ఆ ప్రమాదం కారణంగా రెండు శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చిందని, మొత్తం 48 కుట్లు పడ్డాయని చెప్పారు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టిందని, అనంతరం సరైన కథ కోసం కూడా కొంత సమయం కేటాయించాల్సి వచ్చిందని వివరించారు.ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ‘లెనిన్’ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కూడా అఖిల్ భావోద్వేగంగా మాట్లాడారు. ఈసారి నేను ఎక్కువగా మాట్లాడను. నా సినిమానే మాట్లాడుతుంది. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ‘లెనిన్’లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు.ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రంతో అఖిల్ తన కెరీర్‌లో బలమైన విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223